పినపాక : గోపాలరావుపేటలో జయంతి నిర్వహిస్తున్న గౌడ సంఘం నాయకులు

సారపాక : పాపన్నగౌడ్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న గౌడ, బీసీ సంఘాలు, వివిధ పార్టీల నాయకులు

టేకులపల్లి : సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

తిరుమలకుంటలో నినాదాలు చేస్తున్న గౌడ కులస్తులు

అశ్వారావుపేట టౌన్ : నివాళులర్పిస్తున్న గౌడసంఘం నాయకులు

సర్వాయి పాపన్నగౌడ్‌కు ఘన నివాళి

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని జిల్లావ్యాప్తంగా ఆదివారం పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన వర్గాల కోసం 400 ఏండ్ల క్రితమే పోరాడిన గొప్ప వీరుడు పాపన్నగౌడ్ అని ఈ సందర్భంగా వక్తలు ఆయన్ని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయాల సాధనకు అంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మెరుగైన సమాజం కోసం కృషిచేసిన మహానుభావులందరినీ స్మరించుకుంటున్నామన్నారు. బహుజనులకు రాజ్యాధికారం కోసం మొగలు రాజులను చీల్చి చెండాడి వాళ్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు పాపన్నగౌడ్ అని పేర్కొన్నారు. 12మంది సైన్యంతో ఏర్పాటైన తన ప్రస్థానం అంచలంచెలుగా 12వేల మంది సైన్యాన్ని తయారుచేసి గోల్కొండ కోటను ఏలిన గొప్పవీరుడు, బహుజన బిడ్డ పాపన్నగౌడ్ అని కొనియాడారు.

- నమస్తే నెట్‌వర్క్

కొత్తగూడెం అర్బన్ : నివాళులర్పిస్తున్న ఎర్రా కామేష్

మణుగూరులో గౌడ సంఘం నాయకులు

ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహిస్తున్న గౌడ కులస్తులు

పాల్వంచ రూరల్ : పాపన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రముఖులు

అన్నపురెడ్డిపల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు

రూ.85 వేల నగదు మాయం

పాల్వంచ రూరల్, ఆగస్టు 18 : ఇంట్లో ఎవరూలేని సమయంలో గుర్తుతెలియని దండగులు రూ.85వేల నగదు అపహరించిన ఘటన మండలంలోని లక్ష్మీదేవిపల్లి(ఎస్)లో ఆదివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరితా స్కూల్‌కు వెళ్లే రోడ్డులో నివాసం ఉండే జయప్రకాష్‌రెడ్డి దంపతులు ఆదివారం కావడంతో ఇంటికి తాళం వేసి చర్చికి వెళ్లారు. విషయాన్ని గమనించిన దుండగులు ఇంట్లోకి వెళ్లి బీరువా తాళం పగులగొట్టారు. అందులోని సామాన్లు చిందరవందర చేసి రూ.85 వేల నగదును ఎత్తుకెళ్లారు. జయప్రకాష్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుతో యువకుడు మృతి

మడకం కామరాజు (ఫైల్)

దుమ్ముగూడెం, ఆగస్టు 18: పాముకాటుతో యువకుడు మృతిచెందిన ఘటన ఆదివారం మండల పరిధిలోని నడికుడిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మడకం కామరాజు (26) గ్రామ శివారులోని పోడు పొలంలో కలుపు మందు పిచికారీ చేస్తున్నాడు. అదే సమయంలో పాము కాటు వేయడంతో కామరాజు కేకలు వేశాడు. చుట్టుపక్కల కూలీలు, రైతులు వచ్చి రోడ్డు మార్గం సరిగా లేకపోవడంతో భుజాన వేసుకుని రెండు కిలోమీటర్లు నడిచి గ్రామానికి చేరుకుని ఆటోలో ముకలపాడు పీహెచ్‌సీకి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు.

మహిళకు పాముకాటు

ఆళ్ళపల్లి, ఆగస్టు 18: మండల కేంద్రానికి చెందిన మద్దెల లలిత ఆదివారం పాముకాటుకు గురైంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రతి రోజూలానే లలిత పొలం పనులకు వెళ్తుంటే పొదల్లో ఉన్న పాము కాటు వేసింది. గమనించిన స్థానికులు ఆమెను వెంటనే స్థానిక వైద్యశాలకు అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పెద్దమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

అమ్మవారిని దర్శించుకుంటున్న మంగీలాల్

టేకులపల్లిలో బోనాల వేడుకలు

పాల్వంచ రూరల్; ఆగస్టు 18 : మండలంలోని కేపీ-జగన్నాథపురం గ్రామాల మధ్య గల పెద్దమ్మతల్లి దేవాలయంలోని శ్రీకనకదుర్గ అమ్మవారిని అదివారం భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం ఏర్పడింది. అన్నప్రాసన, తలనీలాలు, వాహన పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించుకున్నారు. తెలంగాణ హైకోర్టు ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ గవర్నమెంట్ ప్లీడర్ బి. మంగీలాల్ పెద్దమ్మతల్లిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంల ఈవో రజనీకుమారి పాల్గొన్నారు.

టేకులపల్లిలో...

టేకులపల్లి, ఆగస్టు 18 : మండల కేంద్రంలో కొమురంభీం బజారుకు చెందిన ఆదివాసీ మహిళలు ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు చెల్లించారు. మహిళలందరూ ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో, డప్పువాయిద్యాలతో అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి బోనాలు, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామదేవతలకు, బొడ్రాయికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం ముత్యాలమ్మతల్లికి పసుపు, కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజలకు రాఖీ శుభాకాంక్షలు

బూర్గంపహాడ్ (భద్రాచలం), ఆగస్టు 18: భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాల ప్రజలందరికీ ఐటీడీఏ పీవో బి.రాహుల్ ముందస్తుగా రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలతో, అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటారని గుర్తు చేశారు.

హరీష్ కార్యాలయంపై దాడి హేయం

దుమ్ముగూడెం, ఆగస్టు 18: బీఆర్ఎస్ నేత హరీష్‌రావు క్యాంపు కార్యాలయం, బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం హేయనీయమని బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు దామెర్ల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. క్యాంపు కార్యాలయంపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడిచేసిన వారికి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన మాట్లాడితే దాడులు చేస్తారా.. అని ప్రశ్నించారు. కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు గాయత్రి మందిరంలో అంతర్ మందిర దర్శనం

దమ్మపేట, ఆగస్టు 18 : దమ్మపేటలో వేంచేసియున్న గాయత్రి సంజీవని ఆశ్రమంలో సోమవారం అంతర్ మందిర దర్శనం అవకాశం కల్పించనున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు మూర్తీజీ తెలిపారు. భక్తుల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు దరించి రావాలని మూర్తీజీ సూచించారు.

తండ్రిపై కొడుకు దాడి

అశ్వారావుపేట టౌన్, ఆగస్టు 18 : తాగి ఇంటికి వస్తున్న కొడుకుని మందలించిన తండ్రిపై దాడి చేసిన ఘటనలో బాధితుడి ఫిర్యాదు మేరకు ఆదివారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై యాఖూబ్ అలీ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే పేరాయగూడెం పంచాయతీలోని డ్రైవర్స్ కాలనీ నివాసి నాయిని వెంకట నారాయణ కొడుకు చక్రధర్ మద్యానికి బానిసై రోజు తాగి ఇంటికి వస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే యథావిధిగా తాగి ఇంటికి వచ్చిన కొడుకు చక్రధర్‌ను తండ్రి మందలించడంతో కోపానికి గురై తండ్రిపై దాడి చేసి గాయపరిచాడు. దీంతో బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. గాయపడిన తండ్రిని వైద్యం నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు ఏఎస్సై తెలిపారు.

ఎంపీవో హఠాన్మరణం

చుంచుపల్లి, ఆగస్టు 18 : చుంచుపల్లి మండల ఎంపీవో గుంటి సత్యనారాయణ(60) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందాడు. శనివారం మంచిగానే ఉండి ఇంతలోనే ఇలా జరిగిందని భార్య, పిల్లలు శోకసంముద్రంలో మునిగిపోయారు. మండలంలో మంచి అధికారిగా పేరు ఆయనకు ఉంది. సత్యనారాయణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

'ఎస్సీల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీ'

చండ్రుగొండ, ఆగస్టు 18 : ఎస్సీ ఉపకులాల మధ్య బీజేపీ, టీడీపీలు చిచ్చు పెట్టాలని చూస్తున్నాయని మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మేకతోటి కాంతయ్య విమర్శించారు. ఆదివారం స్థానిక ఎస్సీ కాలనీలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా బడుగు శంకర్‌ను నియమించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

జనబలంతో ముందుకుసాగుదాం

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 17 : అధికార బలంతో కాకుండా జనబలంతో కమ్యూనిస్టు పార్టీని అగ్రభాగాన నిలబెడుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం ఎస్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కష్టజీవుల వెన్నంటి ఉండేది, అన్నివర్గాల ప్రజల కష్టాల్లో పాలుపంచుకునేది ఒక్క కమ్యూనిస్టులేనని చెప్పారు. అధికారం శాశ్వతం కాదని, ఎన్ని మంచిపనులు చేసి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించామన్నదే ముఖ్యమని, అధికార పార్టీ తప్పులు చేస్తే వేలెత్తి చూపుతామన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, బి.అయోధ్య, సలిగంటి శ్రీను పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

అనుబోస్ ఇంజినీరింగ్ కాలేజీ పూర్వ విద్యార్థులు

పాల్వంచ, ఆగస్టు 18 : పాల్వంచ పట్టణంలోని అనుబోస్ ఇంజినీరింగ్ కళాశాలలో 2009-13 సంవత్సరంలో ఈసీఈ ఇంజినీరింగ్ చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకుని ఆదివారం రోజంతా సంతోషంగా గడిపారు. ఆనాడు చదువుకున్న 50మంది ఒక చోటకు చేరుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఆనాటి గురువులను, అప్పటి ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌ను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులతోపాటు ప్రస్తుత కళాశాల సెక్రటరీ తలశిల భరత్ కృష్ణ, అవని, ప్రిన్సిపాల్ సుబ్బారావు, వెంకన్న పాల్గొన్నారు.

కలకత్తా డాక్టర్ ఘటన అమానుషం

చుంచుపల్లి, ఆగస్టు 18 : కలకత్తా డాక్టర్‌పై జరిగిన ఘటన అమానుషమని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ప్రకృతి ప్రేమికుడు చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్ అన్నారు. ఆదివారం మొక్కను నాటి వినూత్నంగా నిరసన తెలిపాడు. ఆడపిల్లలను మొక్కలా ఎదగనివ్వాలని, ఆడపిల్లలపై జరిగే రక్కసిమూకల దాడులపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపాలని అన్నారు. చిన్నారులతో కలిసి బాధితురాలికి మద్దతు తెలిపారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని ప్లకార్డులు పట్టుకొని నినదించారు.

మొక్కను నాటి నిరసన తెలుపుతున్న చిన్నారులు

విత్తన కంపెనీ ప్రతినిధుల పట్టివేత

మొక్కజొన్న బెండ్లను చూపుతున్న బాధిత రైతులు

పెనుబల్లి, ఆగస్టు 18: తమకు నకిలీ విత్తనాలు అంటగట్టారన్న ఆగ్రహంతో ఓ విత్తన కంపెనీ ప్రతినిధులను రైతులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మండలంలోని పార్థసారథిపురం గ్రామానికి చెందిన ఐదుగురు రైతులు, ఏపీలోని తిరువూరులో ఓ సీడ్ కంపెనీకి చెందిన మొక్కజొన్న విత్తనాలను డీలర్ వద్ద కొనుగోలు చేసి సాగు చేపట్టారు. మూడు నెలలు దాటినా కూడా దిగుబడి రాలేదు. మొక్కజొన్న కంకులకు విత్తనాలు రాలేదు. కంకులు సన్నగా, మొక్క బలహీనంగా ఉన్నాయి. దీంతో ఆ రైతులు పలుమార్లు సంప్రదించినప్పటికీ సదరు విత్తన డీలర్ పట్టించుకోలేదు. ఆ గ్రామానికి ఆదివారం వచ్చిన ఆ సీడ్ కంపెనీ ప్రతినిధులను బాధిత రైతులు పట్టుకుని, వీ.ఎం.బంజర పోలీసులకు అప్పగించారు. మూడు నెలలపాటు పంట నష్టపోయామంటూ ఆ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు నష్టపరిహారం చెల్లించాలని, విత్తన డీలర్‌పై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న గుగులోత్ శ్రీనివాస్‌నాయక్

చండ్రుగొండ, ఆగస్టు 18 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా, భేషరతుగా చేయాలని బీజేపీ జిల్లా నాయకులు గుగులోత్ శ్రీనివాస్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం పోకలగూడెంలో రుణమాఫీ కానీ రైతులతో నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్‌మాట్లాడుతూ.... రైతులకు ఇచ్చిన మాటల ప్రకారం వెంటనే పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలన్నారు. లేనిపక్షంలో త్వరలో రైతులతో కలిసి ప్రత్యక్ష కార్యచరణ ప్రకటిస్తామన్నారు. సమావేశంలో కొడెం నాగేశ్వరరావు, చిట్టెంశెట్టి శ్రీను, బూరుగు రామారావు, యడ్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

ఆళ్ళపల్లి, ఆగస్టు 18: పదో తరగతిలో మండలంలో మొదటి ర్యాంక్ సాధించిన మలిపెద్ది ప్రణవిని ఆదివారం సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా శాలువాతో సన్మానించి పై చదువులకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అనంతోగు కేజీబీవీ పాఠశాలలో చదువుకొని మండలంలోనే అత్యధిక మార్కులు(9.5) సాధించి మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన ప్రణవికి, పాఠశాల ఉపాధ్యాయుల బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. రేసు ఎల్లయ్య, ముక్తార్ పాషా, నాయకులు రమేష్, శ్రీనివాస్, షాహిద్, సూర్యనారాయణ, ఎస్వో పద్మ పాల్గొన్నారు.

చర్చిలో పీఠాధిపతి ప్రత్యేక ప్రార్థనలు

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న పీఠాధిపతి సగిలి ప్రకాష్

ఆళ్ళపల్లి, ఆగస్టు 18: ఉమ్మడి ఖమ్మం జిల్లా రోమన్ కేతలిక్ కమిషన్ ఖమ్మం మేత్రాసన పీఠాధిపతి డాక్టర్ సగిలి ప్రకాష్ ఆదివారం ఆళ్ళపల్లి విచారణలోని పునీత పౌల్‌పేతురు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం శాంతి విద్యానికేతన్ పాఠశాల, గ్రామాల్లో నిర్మించిన పెద్ద వెంకటాపురం, తిర్లాపురం, పాతూరు, జిన్నెలగూడెం, మర్కోడు, గుండాల మండలంలోని చర్చిల పరిస్థితులను విచారణ గురువు యాకోబును అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పరమ ప్రభాకర్, కిరణ్, అంతోని, నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి పాల్గొన్నారు.

రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో రాఖీ వేడుక

రాఖీలు కట్టుకుంటున్న చిన్నారులు

అశ్వాపురం, ఆగస్టు 18: మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్‌లో ఆదివారం రాఖీ వేడుకలు నిర్వహించారు. చిన్నారులకు రాఖీ పండుగ విశిష్టత గురించి హెచ్ఎం దొడ్డా రమేష్ వివరించారు. నీకు నేను రక్ష.. నాకు నీవు రక్ష.. మనందరం దేశానికి రక్ష అంటూ విద్యార్థులంతా ఒకరినొకరు దేశభక్తిని, సోదరభావాన్ని చాటి చెబుతూ రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రజకసంఘం పట్టణ అధ్యక్షుడిగా అజిత్

కొత్తగూడెం అర్బన్, ఆగస్టు 18 : రజకసంఘం కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడిగా సుంకర అజిత్ ఎన్నికయ్యారు. ఆదివారం ఉర్దుఘర్‌లో జరిగిన ఎన్నికల్లో అనంత సరోజపై 226 ఓట్లతో గెలుపొందారు.